జ్యోతి మినీ కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

# హాండ్ కఫ్

## - మధు చక్రవర్తి -

ఈ కాలం కుర్రకారు మరీ బరితెగించి ప్రవర్తిస్తున్నారు. బస్సెక్కిన దగ్గర్నుంచీ చూస్తున్నాను వాళ్ళిద్దర్నీ. అది బస్సనీ, దీంట్లో యింకా ప్రయాణికులు ఉన్నారన్న స్పృహే లేకుండా ఒకటే వక వకలూ. సృష్టిలోని ఆనందమంతా తమదేఅన్నట్టుగా—లోకమంతా తామిద్దరమే అన్నట్టుగా.

ముందు గేటు పక్కగా కూర్చున్నారు.

కొత్తగా పెళ్ళయిందన్నట్టుగా, ఆ అమ్మాయి మెడ వెనుకగా పసుపుతాడు ముడి కనిపిస్తోంది. బహుశా వాళ్ళు సింహాచలంలో బస్సెక్కి ఉండాలి. నేను గోపాల పట్నంలో ఎక్కినప్పటి నుంచీ చూస్తున్నాను-ఒకరి మీద ఒకరు ఒరిగి పోవటం, ఒకరికి ఒకరు కొరుక్కోవటం.

నిజం చెప్పొద్దూ-ఆ అమ్మాయి చాలా బాగుంది. దాంపత్య జీవితపు తొలిరోజుల్లో దనాన్ని-సుఖాన్ని అనుభవిస్తున్న తృప్తి ఆమె కళ్ళలో....బుగ్గల్లో కొట్టొచ్చినట్టు కనబడుతోంది, మరి అతనూ?....ఒత్తయిన ఉంగరాల జుట్టుతో....సిటారైన ముక్కుతో,...పచ్చని మేని ఛాయతో... అందగాడే!

ఎంత అందంగా ఉంటే మాత్రం.... ఎంత దంపతులైతే మాత్రం...యిలా పది మందిలోనూ, మరీ యింత యిదిగా ఛ... ఛ.ఛ.ఛ..మన సాంప్రదాయం- కట్టుబాటు మరచి.. ఇంత చౌకబారుగా.. నాకు ఒళ్ళుమండి పోతోంది. అయినా వాళ్ళ కోసం అనవసరంగా నా "మూడ్" పాడు చేసుకోవటం నా కిష్టంలేదు. అందుకనే ఈరోజు సాయంత్రం నా కార్యక్రమం వేపు నా ఆలోచనల్ని మళ్ళించాను. ఈ సాయంత్రం స్థానిక సెంట్రల్ లైబ్రేరీలో ఏర్పాటు చేసిన సాహిత్య సభలో నన్ను వక్తగా ఆహ్వానించారు. ఇలా సాహిత్య సభల్లో ఉపన్యసించడం పదేళ్ళుగా నాకు పరిపాటైపోయింది. సభలో మాట్లాడవలసిన అంశాలను మనసులోనే మననం చేసుకుంటున్నాను.

గత యిరవై యేళ్ళుగా రచనలు చేస్తున్నాను. సాహిత్యంతో పరిచయమున్న వారందరిలో నేనో ప్రముఖ సాహితీవేత్త

## స్నేహబిందువు

ఒక్క బీజంలో అగణిత వన
వితానాలు
ఒక్క బిందువులో అగణిత
వనధితానాలు
దేశ-ధర్మ-జాతి-వర్గ వంతెనలు దాటి
ఒకే విరాట హృదయంలో
(విరాజితాలు) ప్రకంపితాలు
రూపగంధ భేదమున్నాకూడ
మన్ను మలినం కాదు
కోటిదీపకాంతులై వెలుగుతుంది
ఒక్క స్నేహబిందు

**విద్యారణ్య కామ్లేకర్**

నన్న గుర్తింపు ఉంది. మంచి రచయిత నన్న పేరుంది

బస్సు పోర్టు ఏరియాలోంచి పోతోంది.

నా ఆలోచనల్లోంచి తేరుకుని వాళ్ళ ...పు చూసాను.

మామూలే - ఇంకా వాళ్ళలో :లోనే విహరిస్తున్నారు వాళ్ళది ఈ ప్రాంతం కాదేమో-కనుచూపు మేర పరచుకున్న కన్వేయర్ బెల్టును-గుట్టగుట్టలుగాపోగులు పోసిన గంధకపు పొడిని-దూరంగా హార్బరులో లంగరు వేస్తున్న షిప్పుల్ని-ఎత్తయిన క్రేన్స్‌ని యారాడ కొండమీది లైటు హౌస్‌ని చేత్తో గొప్పగా చూపిస్తూ-కాబూల్లో ఉన్న మనిషితో, కేబుల్లో మాట్లాడుతున్నట్టు, ఆరున్నొక్క శృతిలో ఆంజనేయరాజులా అతగాడు అరుస్తూ, అభినయించి చెబుతుంటే-ఆమెగారు మహా ఆశ్చర్యపడిపోతూ, చక్రాల్లాంటి కళ్ళను పరిత విశాలంగా చేసి చూస్తూ వింటోంది. నాకు ఉన్నపళంగా లేచి వెళ్ళి అతగాడి నోరు మూయించాలని పించింది.

"బొత్తిగా సంస్కారం..సివిక్ సెన్స్ లేని క్రీచర్స్.."నాలో నేనే గొణుక్కున్నాను. ఎందుకో మొదట్నించీ ఆ జంట పట్ల నాకు సదభిప్రాయం కలగ లేదు వాళ్ళ చేష్టలు చిరాకనిపిస్తున్నా - అటు వేపు చూడకూడదనుకుంటూనే చూస్తున్నాను.

బస్సు పోర్టు బస్టాప్‌లో ఆగింది.

అతను లేచాడు. లేపాక్షి లాల్చీలో బెంగాలీ బాబులా ఉన్నాడు. ఆవిడగారు విక్టోరియ మహారాణిలా అతి నెమ్మదిగా-ధీమాగా-దర్జాగా లేచి తనను వదిలి ఎక్కడికో పారిపోతాడని కాబోలు తామర తూడులాంటి తన చేతిని, అతగాడి నడుము చుట్టూ పోనిచ్చి నుతి మెత్తంగా పట్టుకుంది. మరి అతగాడు తక్కువ తిన్నాడా!....తన బలమైన ఎడమ చేతిని ఆమెగారి నడుం చుట్టూ వేసి మరీ తదగ్గరకు హత్తుకుంటున్నాడు..

అబ్బబ్బ ..అవికారపు చేష్టలకి నాకు వాంతి వచ్చేట్టుగా ఉంది. చూళ్ళేక తల దించుకున్నాను

సుత్రంగా ఇంటికెళ్ళాక వాత్సాయనుడి భంగిమలన్నీ ఒకటికి వది సార్లు ప్రాక్టీసు చేసుకోమను. నేను కాదన్నా కాసీ-పదిమందిలో... ఇదేమిటి... పెద్ద అమర ప్రేమికుల్లా... బస్సుకదలగానే తలెత్తి కిటికీలోంచి పక్కకి చూసాను. వాళ్ళిద్దరూ రోడు దాటుతున్నారు.

అప్పుడు చూసాను-ఆమెను పూర్తిగా.

ఆమె పాదాల లేత తమల పాకుల్లా లేవు.

ఎండిపోయిన ఆకుల్లా, పోలియోవాత పడి ముడుచుకుపోయాయి కాళ్ళు వికృతంగా వంకర తిరుగున్నాయి.

అతను....ఆమె నడుంచుట్టూ చేయి వేసి, పొదివిపట్టుకుని, జాగ్రత్తగారోడ్డును దాటిస్తున్నాడు.

వెళ్తుంటే.... పెళ్ళినాటినుండీ— పదిహేనేళ్ళ నుండీ— వంటింటికీ— పడకటింటికీ పరిమితమైపోయి ఎలాంటి షికార్లు-సరదాలు—కనీసం సినిమాలు ఎరుగక, ఎప్పుడూ ఉబ్బసంతో దగ్గుతూ, జీవిత ఖైదీలా ఇంట్లోనే మగ్గుతూ— నన్ను ఎప్పుడూ ఏమీ కోరి ఎరుగని నా భార్య సీత గుర్తుకొచ్చింది....

ఆర్ద్రతతో నా కళ్ళు చెమ్మగిల్లాయి.



నేను షాక్ తిన్నాను!

ఆ అభాగ్యురాల్ని జీవితభాగస్వామిగా స్వీకరించిన అతని హృదయం ఆకాశమంత విశాలంగా - అతని వ్యక్తిత్వం మేరుపర్వతమంత ఎత్తుగా అనిపించాయ్ నాకు.

తన భార్య అవిటిదైనా-పదిమందిలో ధైర్యంగా - హుందాగా నీకు తోడు నేనంటూ అతనలా ఆమెను నడిపించుకు

అవిటిదాన్ని అర్థాంగిని చేసుకున్న అతని ఆదర్శం....మానసికంగా నాలోని అవిటితనాన్ని బట్టబయలు చేసింది. నా నలభై యేళ్ళ జీవితం.... అనుభవం.... ఆలోచన...అవగాహన....అన్నీ ఒక్కసారిగా అవిటివై పోయాయనిపించాయి. సిగ్గుతో నా ఒళ్ళు చచ్చిపోయింది.

బస్సుమాత్రం తనకేమీ పట్టనట్టు ముందుకు పోతూనే ఉంది. ★